

జై తెలంగాణ

ఘనంగా రాష్ట్ర ఆవిర్భావ వేడుకలు

వాడవాడలా మువ్వన్నెల రెపరెపలు.. ఎటు చూసినా సందడే..


ఘట్‌కేసర్‌లో జాతీయ జెండాకు వందనం చేస్తున్న చైర్ పర్సన్ పావనీజంగయ్య, ముత్యాలు, రాధాకృష్ణ


అవుషాపూర్‌లో వేడుకల్లో జంగయ్య, మాధవరెడ్డి


ఘట్‌కేసర్ ఎంపీడీఓ కార్యాలయం ఆవరణలో ఎంపీపీ సుదర్శన్‌రెడ్డి, ఎంపీడీఓ గీతారెడ్డి తదితరులు


ఘనాపూర్‌లో రాష్ట్ర ఆవిర్భావ వేడుకల్లో మహేశ్‌గౌడ్, గోపాల్‌రెడ్డి


ఎఫ్‌ఎస్‌సీఎస్ కార్యాలయంలో జెండా ఆవిష్కరిస్తున్న డీసీఎంఎస్ వైస్ చైర్మన్ మధుకర్‌రెడ్డి


పోతాయిపల్లిలో జెండా ఆవిష్కరణలో..


కీసర మండల పరిషత్ కార్యాలయంలో జెండా ఆవిష్కరిస్తున్న ఎంపీపీ మల్లారపు ఇందిర


దమ్మాయిగూడ మున్సిపల్ ఆఫీస్‌లో త్రివర్ణ పతాకాన్ని ఎగురవేస్తున్న చైర్ పర్సన్ వసుపతి ప్రణీత


నాగారం మున్సిపాలిటీలో చైర్మన్ చంద్రారెడ్డి


గుండ్లపోచంపల్లి మున్సిపల్ కార్యాలయం వద్ద మున్సిపల్ ప్రజాప్రతినిధులు, నాయకులు


అన్నోజిగూడ ఆర్జీకేలో కౌన్సిలర్ బాలగోని వెంకటేశ్‌గౌడ్ తదితరులు


మేడ్చల్ పట్టణంలోని అంబేద్కర్ విగ్రహానికి నివాళులర్పిస్తున్న కాంగ్రెస్ జిల్లా అధ్యక్షుడు హరివర్ధన్‌రెడ్డి, నాయకులు


మేడ్చల్‌లో జయశంకర్ విగ్రహానికి నివాళులర్పిస్తున్న నాయకులు


కండ్లకోయలో జాతీయ జెండా ఆవిష్కరిస్తున్న కాంగ్రెస్ నాయకులు


పోచారం మున్సిపల్ ఆఫీస్ ఆవరణలో జెండా ఆవిష్కరిస్తున్న చైర్మన్ కొండల్‌రెడ్డి


మేడ్చల్‌లో రక్తదానం చేస్తున్న యువకులు


మేడ్చల్ మున్సిపల్ కార్యాలయంలో కౌన్సిలర్లు


మేడ్చల్ మండల పరిషత్ కార్యాలయంలో జెండా ఎగురవేస్తున్న ఎంపీపీ


జవహర్‌నగర్ కార్పొరేషన్ కార్యాలయంలో జెండా ఎగురవేస్తున్న మేయర్ శాంతి కోటేష్‌గౌడ్


సంస్కృతి టౌన్‌షిప్‌లో జెండా ఆవిష్కరిస్తున్న కౌన్సిలర్ హరిప్రసాదరావు


జవహర్‌నగర్‌లో కాంగ్రెస్ ఆధ్వర్యంలో అధ్యక్షుడు మల్లెపూల శ్రీకాంత్ యాదవ్


అమరవీరుల స్థూపానికి నివాళులర్పిస్తున్న పీర్జాదిగూడ డిప్యూటీ మేయర్ కుర్ర శివకుమార్‌గౌడ్


బోడుప్పల్ హేమానగర్‌లోని ఎస్ఆర్‌డీజీ స్కూల్‌లో రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకలు

అగ్రి ప్రొఫెషనల్స్ సమావేశం


సమావేశంలో అగ్రి ప్రొఫెషనల్స్ కమిటీ సభ్యులు

మేడ్చల్‌రూరల్: మేడ్చల్ అగ్రి ప్రొఫెషనల్స్ అసోసియేషన్ సమావేశం ఆదివారం మేడ్చల్‌లోని ఓ ఫంక్షన్ హాల్‌లో నిర్వహించారు. అసోసియేషన్ అధ్యక్షుడు రవి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన సమావేశంలో మేడ్చల్ మున్సిపాలిటీతో పాటు మండలానికి చెందిన అగ్రి ప్రొఫెషనల్ కమిటీ సభ్యులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. సమావేశంలో వారి సమస్యలు, కమిటీ అభివృద్ధిపై చర్చించుకున్నారు. కమిటీ సభ్యులకు అన్నివిధాలా అసోసియేషన్ అండగా నిలుస్తుందని అధ్యక్షుడు రవి తెలిపారు. సమావేశంలో ఉపాధ్యక్షుడు సత్తిరెడ్డి, డాక్టర్ కలియుగం, కేవీ రావు, బీమయ్య, రవీంద్ర, దాసు, సభ్యులు పాల్గొన్నారు.

నేటి నుంచి పదో తరగతి సప్లిమెంటరీ పరీక్షలు

సాక్షి, మేడ్చల్ జిల్లా: పదో తరగతి అడ్వాన్స్‌డ్ సప్లిమెంటరీ పరీక్షలు సోమవారం నుంచి ప్రారంభం కానున్నాయి. ఈ పరీక్షలకు మేడ్చల్–మల్కాజిగిరి జిల్లా వ్యాప్తంగా 5,106 మంది విద్యార్థులు హాజరవుతున్నారు. వీరి కోసం జిల్లాలో 23 పరీక్షా కేంద్రాలను ఏర్పాటు చేసినట్లు డీఈఓ విజయకుమారి తెలిపారు. పదో తరగతి పరీక్షలు పకడ్బందీగా నిర్వహించేలా 23 మంది చీఫ్ సూపరింటెండెంట్‌లతో సహా డిపార్ట్‌మెంటల్ ఆఫీసర్లు, నాలుగు బృందాల ఫ్లయింగ్ స్క్వాడ్స్‌ను నియమించామన్నారు. సోమవారం నుంచి 13 వరకు పదో తరగతి పరీక్షలు ఉదయం 9:30 గంటల నుంచి మధ్యాహ్నం 12:30 గంటల వరకు జరుగుతాయన్నారు. జిల్లా వ్యాప్తంగా అన్నీ పరీక్షా కేంద్రాల్లో విద్యార్థులు ఎలాంటి ఇబ్బందులు ఎదుర్కోకుండా అన్ని వసతులు ఏర్పాటు చేశామన్నారు.

అస్వస్థతకు కారణమైన వారిపై కేసు

ఘట్‌కేసర్: అస్వస్థతకు కారణమైన ఆహారాన్ని వడ్డించిన అరేబియా మండీ నిర్వాహకులపై ఘట్‌కేసర్ పోలీసులు కేసు నమోదు చేశారు. సీఐ సైదులు తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. రాంపల్లిలో నివసించే ఆలేరుకు చెందిన కోలోజు నర్సింహచారి కూతురు మాధ్యతి ఉషారాణి, అల్లుడు మహేశ్ నర్సాపూర్‌లో ఉంటున్నారు. గతనెల 31న నర్సాపూర్ నుంచి బయలుదేరి భువనగిరి స్వర్ణగిరి ఆలయాన్ని 11 మంది సభ్యులతో కలిసి దర్శించారు. అనంతరం ఘట్‌కేసర్‌కు చేరుకొని స్థానిక అరేబియా మండీలో ఉషారాణి, మహేశ్, అశోక్, చందు, మౌనిక, రేణుక భోజనం చేయగా మిగిలిన 5 మంది చిన్న పిల్లలు భోజనం చేయలేదు. అనంతరం నర్సాపూర్‌కు వెళ్లగా భోజనం చేసిన వారు అస్వస్థతకు గురయ్యారు. వెంటనే సంగారెడ్డి ప్రభుత్వ ఆస్పత్రిలో వైద్యం పొందారు. కూతురు, అల్లుడు ఇతర కుటుంబ సభ్యుల అస్వస్థతకు కారణమైన అరేబియా మండీ యాజమానులపై చర్యలు తీసుకోవాలని నర్సింహచారి పీఎస్‌లో ఫిర్యాదు చేశాడు. కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు.

పేదలకు మెరుగైన వైద్యం అందించాలి

టీ పీసీసీ ఉపాధ్యక్షుడు వజ్రేశ్‌యాదవ్


ఆస్పత్రిని ప్రారంభిస్తున్న వజ్రేశ్‌యాదవ్, సుదర్శన్‌రెడ్డి, యజమాని మనోహర్‌రావు

ఘట్‌కేసర్: పేదలకు మెరుగైన వైద్యం అందించాలని టీ పీసీసీ ఉపాధ్యక్షుడు వజ్రేశ్‌యాదవ్, ఎంపీపీ సుదర్శన్‌రెడ్డి అన్నారు. చౌదరిగూడ జోడిమెట్ల సమీపంలో నిర్వాహకులు డాక్టర్ మనోహర్‌రావు, డాక్టర్ సునీత ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన సూర్య ఆస్పత్రిని ఆదివారం ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సామాన్యులకు వైద్యం అందించడానికి ఆస్పత్రి నెలకొల్పడం అభినందనీయమన్నారు. కార్యక్రమంలో కాంగ్రెస్ బీ బ్లాక్ అధ్యక్షుడు మహేశ్‌గౌడ్, ఎంపీటీసీ రామారావుముదిరాజ్, శ్రీకాంత్‌రెడ్డి, రాములుగౌడ్, బాలేశ్ పాల్గొన్నారు.

అంబేడ్కర్ రాజ్యాంగంతోనే రాష్ట్రం సాధ్యమైంది


ఘట్‌కేసర్‌లో మాట్లాడుతున్న ధనుశ్‌కిరణ్, అరుణ్‌కుమార్

ఘట్‌కేసర్: రాజ్యాంగంలో అంబేడ్కర్ పొందుపరిచిన ఆర్టికల్–3 ద్వారానే తెలంగాణ ఏర్పాటు సాధ్యమైందని ప్రైమ్ హెల్త్ కేర్ ప్రాజెక్టు మేనేజర్ ధనుష్ కిరణ్ అన్నారు. అంబేడ్కర్ ఆలోచన విధానాలు ప్రజల్లోకి తీసుకెళ్లడానికి ప్రబుద్ధ భారత్ ఇంటర్నేషనల్ బాధ్యుడు మీసాల అరుణ్‌కుమార్ ఆధ్వర్యంలో ఆదివారం అంబేడ్కర్ విగ్రహానికి పూలమాల కార్యక్రమం నిర్వహించారు. అనంతరం వారు మాట్లాడుతూ రాజ్యాంగం ద్వారా అంబేడ్కర్ బడుగు బలహీన వర్గాలకు సమానత్వం కల్పించాడన్నారు. నేటి యువత అంబేడ్కర్ చూపిన మార్గంలో పయనించి ఉన్నత శిఖరాలకు చేరుకోవాలన్నారు. కార్యక్రమంలో దాసు, నర్సింగ్‌రావు, బాలయ్య, జంగయ్య, అంజయ్య, కళ్యాణ శ్రీనివాస్, జగదీశ్ పాల్గొన్నారు.

ఉత్సాహంగా పూర్వ విద్యార్థుల సమ్మేళనం



శామీర్‌పేట్: చిన్ననాటి స్నేహితులంతా కలిసి ఆడిపాడి వయస్సును మరిచిపోయి నాటి మధుర జ్ఞాపకాలను నెమరు వేసుకుంటూ మైమరిచిపోయారు. కూకట్‌పల్లిలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో 1991–1992 సంవత్సరం పదవ తరగతి వరకు చదువుకున్న స్నేహితులంతా ఆదివారం పూర్వ విద్యార్థుల సమ్మేళనం నిర్వహించారు. శామీర్‌పేట్‌లోని సెలబ్రిటీ రిసార్ట్సులో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో 32 సంవత్సరాల తర్వాత అంతా కలిసి సందడి చేశారు. చిన్ననాటి జ్ఞాపకాలను నెమరువేసుకున్నారు.

అభివృద్ధిలో దూసుకెళ్తున్న మేడ్చల్ జిల్లా

రాష్ట్ర ఆవిర్భావ వేడుకల్లో కలెక్టర్ గౌతమ్



సాక్షి, మేడ్చల్ జిల్లా: ప్రభుత్వ ప్రాధాన్యతలకు అనుగుణంగా అభివృద్ధిలో మేడ్చల్–మల్కాజిగిరి జిల్లా పరుగు పెడుతుందని కలెక్టర్ గౌతమ్ తెలిపారు. పారిశ్రామిక ప్రగతి, ఐటీ రంగం విస్తరణలో కూడా ముందున్నామన్నారు. అన్ని సామాజిక వర్గాల ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా గ్రామీణ, పట్టణ, నగర ప్రాంతాలకు ప్రాధాన్యతనిస్తూ.. సమగ్రాభివృద్ధికి అధికారులంతా సమన్వయంతో సాగాలని పిలుపునిచ్చారు. తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ వేడుకల్లో భాగంగా ఆదివారం కలెక్టరేట్ ప్రాంగణంలో జాతీయ పతాకాన్ని ఆయన ఆవిష్కరించారు. అలాగే, పోలీసుల నుంచి గౌరవ వందనాన్ని స్వీకరించారు ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రం ఏర్పడి 10 సంవత్సరాలు పూర్తయి 11వ సంవత్సరంలోకి అడిగిడుతున్న వేళ జిల్లా ప్రజలందరికీ అవతరణ దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. సంక్షేమ, అభివృద్ధి పథకాలు ప్రజల ధరికి చేరేలా పని చేయాల్సిన అవసరం ఉందన్నారు. ప్రభుత్వ ఉద్యోగులందరూ జిల్లా పురోగాభివృద్ధికి పునరంకితులు కావాలన్నారు. మేడ్చల్ జిల్లాను అన్ని రంగాల్లో ముందుకు నడిపేందుకు తమవంతు సహకారాన్ని అందించాలని కోరారు. పార్లమెంట్ ఎన్నికల్లో ఎలాంటి అవాంఛనీయ ఘటనలకు తావు లేకుండా నిష్పక్షపతంగా, శాంతియుతంగా నిర్వహించుకోవడానికి, ఓటింగ్ శాతాన్ని పెంచడానికి కృషిచేసిన జిల్లా యంత్రాంగానికి, ఎన్నికల సిబ్బందికి, పోలీసు అధికారులకు, ప్రజా ప్రతినిధులకు, ప్రింట్, ఎలక్ట్రానిక్ మీడియా ప్రతినిధులకు ఆయన ధన్యవాదాలు తెలిపారు. దేశంలోనే తెలంగాణ రాష్ట్రాన్ని అన్ని రంగాల్లో అగ్రగామిగా నిలపడానికి అందరం కృషి చేద్దామన్నారు. తెలంగాణ ప్రజలు కలలుగన్న ప్రగతిని సాధించాలన్నారు. దీనికి ముందు కీసరలోని అమరవీరుల స్థూపానికి కలెక్టర్ గౌతమ్ ఘనంగా నివాళులర్పించారు. కార్యక్రమంలో డీసీపీ నిఖిత పంత్, జిల్లా అదనపు కలెక్టర్లు అభిషేక్ అగస్త్య, విజయేందర్‌రెడ్డి, వివిధ శాఖల జిల్లా అధికారులు, పోలీస్, కలెక్టరేట్ సిబ్బంది పాల్గొన్నారు.

ఆర్థిక సాయం


ఆర్థిక సాయం అందజేస్తున్న చైర్ పర్సన్ పావనీజంగయ్య, నాగరాజ్‌ముదిరాజ్

ఘట్‌కేసర్: మున్సిపాలిటీలోని కొండాపూర్‌లో అనారోగ్యంతో బాధపడుతున్న మాజీ ఉప సర్పంచ్ కాంగ్రెస్ సీనియర్ నాయకుడు ఇమ్మడి నర్సింహారెడ్డికి కాంగ్రెస్ పార్టీ మున్సిపల్ ఉపాధ్యక్షుడు కొరుటోతు నాగరాజుముదిరాజ్ ఆదివారం రూ.10 వేల ఆర్థిక సాయం చేశారు. ముఖ్య అతిథులుగా మున్సిపల్ చైర్ పర్సన్ పావనీజంగయ్య, కాంగ్రెస్ మున్సిపల్ అధ్యక్ష ప్రధాన కార్యదర్శి ముత్యాలుయాదవ్, రాధాకృష్ణముదిరాజ్, వర్కింగ్ ప్రెసిడెంట్ మశ్చేందర్‌రెడ్డి హాజరై ఆర్థిక సాయం అందజేశారు. కార్యక్రమంలో మాజీ సర్పంచ్ ధనంజయ, జంగయ్య ముదిరాజ్, సంజీవరెడ్డి, శివప్రదీప్‌రెడ్డి, ప్రశాంత్, మహేశ్, సాయిరెడ్డి, వెంకటేశ్, విజయ్, ఆంజనేయులు యాదవ్, రాజారత్నం, రాము, గణేశ్ పాల్గొన్నారు.

పౌల్ట్రీఫామ్ దుర్వాసనతో గ్రామస్తుల ఇబ్బందులు


లక్ష్మాపూర్‌లోని పౌల్ట్రీఫామ్ వద్ద నిరసన తెలుపుతున్న లక్ష్మాపూర్ గ్రామ యువకులు

శామీర్‌పేట్: పౌల్ట్రీ ఫామ్ నుంచి వెదజల్లుతున్న దుర్వాసనతో గ్రామస్తులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని లక్ష్మాపూర్ గ్రామస్తులు ఆవేదన వ్యక్తం చేశారు. మూడు చింతలపల్లి మండలం లక్ష్మాపూర్ గ్రామ యువకులు పౌల్ట్రీఫామ్ ఎదుట నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. పౌల్ట్రీఫామ్‌లో చనిపోయిన వందలాది కోళ్లను ప్రతిరోజూ కాలుస్తున్నారని, దీంతో గ్రామంలోకి దుర్వాసన వెదజల్లుతోందని అసహనం వ్యక్తం చేశారు. దీంతో గ్రామంలోని వృద్ధులు, చిన్నారులు అనారోగ్యానికి గురవుతున్నారన్నారు. గతంలో సైతం ఈ విషయాన్ని పౌల్ట్రీఫామ్ సూపర్‌వైజర్ల దృష్టికి తీసుకువచ్చిన స్పందన లేదని, ఇకనైనా చర్యలు తీసుకోవాలని పౌల్ట్రీఫామ్ యాజమాన్యానికి సూచించారు. లేకుంటే జిల్లా కలెక్టర్ కార్యాలయం దృష్టికి చేరేలా నిరసన తెలుపుతామని హెచ్చరించారు. కార్యక్రమంలో గ్రామ యువకులు మధుకృష్ణ, బాలేష్, సాయి శ్రీనివాస్‌చారి, రవీందర్, భాస్కర్, మోహన్, నవీన్‌కుమార్, రాజేష్, శ్రీనివాస్, సాయి పాల్గొన్నారు.

ఆలయ నిర్మాణంలో అందరూ భాగస్వాములు కావాలి

బోడుప్పల్: బోడుప్పల్ శ్రీసాయినగర్ కాలనీలో నూతనంగా నిర్మిస్తున్న శ్రీసీతారామ ఆలయ నిర్మాణంలో అందరూ భాగస్వాములు కావాలని ఘట్‌కేసర్ ఎంపీపీ ఏనుగు సుదర్శన్‌రెడ్డి అన్నారు. శ్రీసాయినగర్ కాలనీలో నూతనంగా నిర్మిస్తున్న సీతారాముల ఆలయ నిర్మాణం స్లాబ్‌కు రూ.2.70 లక్షల వ్యయంతో బీజేపీ జిల్లా కార్యవర్గ సభ్యులు తుప్పత్ ఆనంద్ తన సొంత నిధులతో వేయించారు. ఈ సందర్భంగా నిర్వహించిన పూజా కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై ప్రారంభించారు. ఆయన మాట్లాడుతూ హిందూ ప్రజల చిరకాల కోరిక అయిన రామమందిరం నిర్మాణం బీజేపీ హయాంలో జరగడం ఎంతో శుభ పరిణామన్నారు. శ్రీరాముడి అనుగ్రహం వల్లే ఇప్పటి వరకు ఐదు దేవాలయాలకు స్లాబ్ వేయించారన్నారు.